

కాంగ్రెస్ హయాం (2005)లో నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలైనా.. 2013 వచ్చే వరకూ అడుగు ముందుకుపడింది లేదు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది. ఎత్తిపోతల పథకం ద్వారా లక్షాయాభైవేల ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. రిజర్వాయర్ రాకతో భూగర్భ జలాల నీటిమట్టం కూడా గణనీయంగా పెరిగింది.

## ముందుకు పోదామా! ఎన్కకా!!

### పాలమూరు చేన్లు.. ఆంధ్రా కూలీలకు మేలు

**ఇయ్యాల** గింత ఖుషీగా ఉన్నం గాని, ఇరవై ఏండ్ల కిందట మా బతుకులు ఎట్లున్నయో తల్సుకుంటే భయమైతది! సక్కటి పొలమున్నా.. సుక్క నీళ్లు లేక అరిగోస పడ్డం. నెట్టెంపాడు కాల్వ ఎండిపోయి.. ఎక్కిరిస్తుండే! పెండ్లాం పిల్లలను బతికిచ్చుకోనీకి పొలం పడావ్ పెట్టి దేశం పోయిన. దుబాయిల శాన దినాలున్నా. అప్పుడే తెలంగాణ కోసం లొల్లి షురు అయింది. రాష్ట్రమొస్తే మా రాతలు మారుతయి గావొచ్చు అనుకుంటుంటి. తెలంగాణ జల్ది రావాలని కోరుకునేది. పట్టిన పట్టు విడవకుండా కేసీఆర్ సారు కొట్లాడి తెలంగాణ తెచ్చిండు. రాష్ట్రం అచ్చినంక కోటి ఆశలతో నేను దేశం ఇడ్సిపెట్టి మా ఊరికొచ్చిన. వానలు మంచిగ పడ్డయ్. పొలంల ఆరుతడి పంటలేసిన. యేండ్లకేండ్లు పూడుకుపోయిన నెట్టెంపాడు కాల్వలకు నీళ్లొచ్చినయ్. ఆ నీళ్లతోని మా పొలం పచ్చవడ్డది. బోర్లల్ల జల పెరిగింది. మా చేనుల పత్తి ఏసిన. వేరేటోళ్ల పొలాన్నీ కౌలుకు తీస్కున్నా. మా తాన పనిచేయనీకి చిత్తూరు కెల్లి కూలీలొస్తున్నరు. కర్ణాటక నుంచి కూడా అస్తున్నరు. వాళ్లకు కూలీ ఇచ్చి.. రెండు పూటల తిండి గూడా పెడ్తున్నా. మా ఇంట్లనే ఉంటరు. బతుకుదెరువు కోసం వలస పోయిన నేను... ఇప్పుడు వలస కూలీలకు కైకిలిస్తున్నా. 'ఇక్కడ చేతినిండా పని దొరుకుతున్నది. ఏ పని చేసుకొని అయినా బతుకొచ్చు. మేము ఇక్కడే ఉండిపోతాం' అని వలస కూలీలు చెబుతున్నారంటే.. తెలంగాణ ఎట్ల మారిందో ఊహించుకోవచ్చు.

• రామకృష్ణ, సద్దలోనిపల్లి, మల్దకల్ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా



కరీంనగర్ | గురువారం 16 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com

1



### అంకాపూర్ రైతులు ఆదర్శం

రైతులు సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించగలరు అని చెప్పడానికి అంకాపూర్ కర్షకులే ఉదాహరణ! ఎప్పుడు ఏ పంట వేయాలి, మార్కెట్ ఎట్ల చేయాలి అన్ని విషయాలూ సమష్టిగా నిర్ణయించుకుంటరు. గ్రామమంతా ఒక్కతాటి మీద ఉండి అభివృద్ధి సాధించారు. రైతు సమన్వయ సమితులు కూడా అదే రీతిలో పనిచేయాలి. అంకాపూర్ రైతాంగం ఏ ఐకమత్యంతోని పురోగతిని సాధించారో, అదే సంకల్పంతో తెలంగాణ మొత్తాన్ని అంకాపూర్‌ను మించి తయారుచేయాలి. అప్పుడే మనం కృతకృత్యులం అయినట్టు!

▪ కేసీఆర్

---

ఎటుమటం!

### చెప్పేటోనికి లేకున్నా..



**చెప్పేటోనికి** వినేటోడు లోకువ అని పెద్దలు ఊరికే అన్లేదు. డబుల్ ఇంజిన్ పార్టీ నేతలకు ఈ సామెత అతికినట్టు సరిపోతుంది. వీళ్లు చెప్పేవి వింటే అసలు ఈ నాయకులు సోయి ఉండే మాట్లాడుతున్నారా? అనే అనుమానం కలగకమానదు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క నరేంద్ర మోదీ వల్లనే సాధ్యమవుతుందట. ఎంత గొప్ప మాట చెప్పారు. హవ్వ, ఇంతకంటే జోక్ ఇంకేదైనా ఉంటుందా?. ఏ చోటా మోటా నాయకుడో ఈ మాట అన్నాడంటే అర్థం చేసుకోవచ్చు. కానీ ఇవి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, శాసనసభలో ఆ పార్టీ పక్షం నాయకుడిగా పని చేసిన అపార రాజకీయ అనుభవం కలిగిన డాక్టర్ లక్ష్మణ్ నోట జారువాలిన ముత్యాలు కావడమే ఆశ్చర్యం! తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఓ ఘోరమైన తప్పిదంగా భావించే నరేంద్ర మోదీ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తారా? తల్లిని చంపి బిడ్డను బతికించారని లోక్‌సభ సమావేశాల్లో ప్రతిసారీ అరిగిపోయిన పాత చింతకాయ పచ్చడి డైలాగులతో తెలంగాణ ఉద్యమాన్ని అవహేళన చేస్తూ అక్కసును వెళ్లగక్కే మోదీ తెలంగాణను అభివృద్ధి చేస్తారా? అబ్బా, ఇంతటి ఆలోచన మీకుగాక ఇంకెవరికైనా కలలో అయినా తడుతుందా? ఈ మాట అనడానికి ముందు జరంత మొహమాటం అయినా అడ్డురాలేదా? చెప్పేటోడు చెబితే వినేటోనికైనా కనీస ఇంగితం ఉంటుందని అనిపించలేదా? తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనముగాక కొనమని అన్నదెవరు? మీ వాళ్లకు నూకలు తినడం నేర్పించమని ఉచిత సలహా ఇచ్చి అవమానించిందెవరు? అంతెందుకు, ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇచ్చారా? బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఎక్కడికిపోయింది? విభజన హామీలను కాకి ఎత్తుకుపోయిందా? ఇన్ని రకాలుగా అన్యాయం చేసి, సందు దొరికినప్పుడల్లా అవమానించి, అవహేళన చేసిన ఆయన తెలంగాణను అభివృద్ధి చేస్తారా? లక్ష్మణ్‌జీ... ఏదన్నా అంటే అన్నారంటారు కానీ, ఏదిబడితే అది మాట్లాడే ముందు జర సోచాయించాలె. నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు అనుకుంటే ఎట్ల కాకా?!

• వెల్జాల

---

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే
- మళ్లీ దొంగరాత్రి కరెంటిస్తరు
- రైతుబంధుతో ఆదుకున్న కేసీఆర్
- ఇదీ ఖిల్లా డిచ్‌పల్లి రైతుల మాట

తెలంగాణ వచ్చే దాకా రైతుకు తిప్పలే ఉంటుండే! దొంగరాత్రి కరెంటు.. ఎందరినో పొట్టన పెట్టుకుంది. ఎరువుల కోసం ఎదురుచూపులు.. అప్పు కోసం పడిగాపులు.. దేశానికి అన్నం పెట్టే రైతు ఆకలిని పట్టించుకున్న నాథుడే లేడు.

తెలంగాణ రాకతో రైతుకు బలమొచ్చింది. పెద్దకాపు రాష్ట్రాన్ని కాపు కాస్తుండటంతో.. అన్నదాతల దరిద్రం తొలగిపోతుంది... అన్నదాతల దరిద్రం తోకముడిచింది. సాగు నీరు చిరునామా కనుక్కొని మరీ వచ్చి ప్రతి పొలాన్నీ ముద్దాడుతున్నది. రైతుబంధుతో తెలంగాణలో రైతు రాజయ్యాడు. గతంలో కల్లం దగ్గర కష్టాలు మాట్లాడుకునే కర్షకులు.. ఇప్పుడు కులాసాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. అలాంటి ముచ్చటే నిజామాబాద్ జిల్లా ఖిల్లా డిచ్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర జోరుగా సాగింది. అన్నదాతల అసలు ముచ్చటలో హీరో మరెవరో కాదు.. మన సీఎం కేసీఆర్..

అసలు ముచ్చట



# పాలిచ్చే బర్రెను అమ్మి.. దున్నపోతును తెస్తమా!

## కేసీఆర్ వెంటే తామంతా అంటున్న అన్నదాతలు

**హనుమాండ్లు:** ఏం పాత ఉపసర్పంచ్ సారూ! గీడ మాతోటి ముచ్చట పెట్టకుంట గటు దిక్కు సూస్తున్నవ్? తిరుగోలే ఉన్న కల్లాలన్నీ కన్ను ఆర్పకుంట సూస్తున్నవ్ ఏంది ముచ్చట?!

**ప్రతాప్‌రెడ్డి:** అరె.. ఎంత మంచి సౌలత్ ఇదీ?! అగ జూడుండ్రి ఊరందరి అడ్లు (వడ్లు) ఒక్కతాటికే అచ్చినయ్.. ఒక్కతాన్నే కాంటా ఐతున్నయ్.. మునుపటి రోజులు యాది మర్సినవా. గదే కాలం నడిస్తే గీడ అడ్లు పోసుడు ఉంటుండెనా? గీడ గింత మందిమి జమ అయితుంటిమా? మన మొఖాలల్ల సంతోషం చూసి ఎన్నాళ్లయింది హనుమాండ్లు! అడ్లు పొలంకాడ కల్లాల్నే ఉన్నయి.. చెడగొట్టు ఆన అత్తే ఎట్లా అన్న బాధలేదు! అడ్లు తడిస్తే అమ్ముడుపోవు అన్న ముచ్చట్నే లేదు.. 'నేను రాజకీయంల తిరుగుత.. ఏమైన చెప్తా.. గందుకే కేసీఆర్ మొకాన మాట్లాడుతున్నా' అనుకుంటుండ్రేమో! రాజకీయాలు చేసేటోళ్లు గీ నాలుగు రోజులే చేస్తరు.. పదవులు ఉంటయ్, పోతయ్. కానీ నీళ్లు నీళ్లే, పాలు పాలే కదా..!

**నర్సింలు:** అవ్ పటేలా! ఏ మాటకు ఆ మాట చెప్పాలి. పది పన్నెండ్లేండ్ల కిందట అంతా ఎద్దు ఏడ్సిన ఎవుసమేనాయే.. మొల్క అలికింది మొదలు అమ్ముకునేదాక ఎన్ని కష్టాలు? నడుమ కొట్టుక తినేటోళ్లే ఎంత మంది ఉంటుండే. గవన్నీ ఇడ్సవెట్టుండ్రి.. ఆరుగాలం కష్టంజేసి కొనాకు గీ అడ్లు అమ్ముకోనీకి ఎంత కష్టమైతుండె. అడ్లు మల్లెపువ్వులోలె ఎంత మంచిగున్నా బేరకాళ్లు చెప్పిందే రేటు.. మనకు అచ్చిందే చాలు అన్నట్టు ఉంటుండె. గిప్పుడు ఎవుసం పండుగైంది.

**శ్రీనివాస్:** అవ్, ఫ్రీగా, అవసరమైనంత కరెంటిచ్చుడు, వడ్లు కొనే సౌలత్‌లు మంచిగున్నయ్.. సుట్టుముట్టు ఊళ్లోళ్లందరూ గీ సొసైటీ ఆఫీసు కాడికి వచ్చి చెప్పులు, పట్టా పాస్‌బుక్కులు లైన్లవెట్టి ఇత్తనాలు, మందు సంచుల కోసం పడిగాపులు కాసుడూ తప్పింది. ఎకరానికి ఒకటే బీస్ బీస్, రెండే యూరియా సంచులు అని రూల్ పెట్టి పోలీసోళ్లను కాపలా పెట్టి ఇచ్చేటి రోజులూ పోయినయ్.. ఎండదెబ్బ తాకి పడిపోవుడూ, ఎరువుల కోసం కొట్లాటలూ.. రక్తాలు కారుడూ లేదు.

**హనుమాండ్లు:** ఎవుసం ఒకటేనా శీను.. అందర్నీ పట్టించుకుంటుండు గదా! ఆ బంధు.. ఈ బంధు అని ఆపతిల అందర్నీ అర్సుకుంటుండు.

**నర్సింలు:** అవ్ హనుమాండ్లు.. ఒక్కొక్కటి సక్కగ జేస్కుంట వస్తున్నడు. మన రైతులకైతే సారు చేసినంత సౌలత్ దునియాల ఎవ్వలు చేయరు. నేను ఎమ్మార్వో కొలువు చేసిన.. పట్వారీ వ్యవస్థల ఎట్లుంటదో నాకు బాగా ఎరుక. ధరణితో ఎంత మంచి మార్పు వచ్చిందో గూడా తెలుసు. లాగోడి కోసం మిత్తికి తెచ్చుకునే బాధ తప్పలేదా? రైతుబంధుతో పెట్టుబడి కోసం ఎవరి కాళ్ల మీదనో పడేదీ లేదు, వడ్డీల బాధా తప్పె.. ఒక లెక్కన ఇదిగూడా మిగులుబాటే కదా! రాష్ట్రమొచ్చి పదేండ్లకే గిన్ని చేస్తే.. ఇంకో పదేండ్లకు ఇంకెన్ని చేస్తడో సోచాయించు.

**ఆశన్న:** అన్నీ ఏమైన గానీ, గా రైతుబీమా అయితే మంచిగున్నది.



ఇయ్యాల రేపట్ల కష్టాలు లేనోడు ఓడున్నడు. గరీబోడి బతుకు కింద మీద ఐతే పెండ్లాం పిల్లలు రోడ్డు మీద పడుడే. జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకొని బొక్కలన్నీ తెల్లవడేదాక పనిచేసినా ఐదు లక్షలు సంపాయించుడు కష్టమే. గాచారం మంచిగ లేక ఏ రోగమో అచ్చి సచ్చిపోతే గుంట భూమి ఉన్నా సరే ఐదు లక్షలు ఇంటికి నడిసొచ్చుడు ఉట్టి ముచ్చట కాదు కదా. ఇయ్యల్ల రేపు ఎవలు ఇస్తున్నరు.

**ప్రతాప్‌రెడ్డి:** తోలుబొమ్మలాట లెక్క ఢిల్లీల ఉండి గీల్లను ఆడిచ్చుడేందో, కప్పల తక్కెడ లెక్క ఎప్పుడూ ఒగొడి కాలు ఇంకోడు పట్టి గుంజుకునుడేందో.. ఎప్పుడూ గదే సీట్ల కొట్లాటలు.. పదవులు పంచాతులు. గా కయ్యాలతోటే కాలం ఎల్లదీస్తరు తప్ప.. యాభై ఏండ్లు చూసినం గదా! మనం ఇచ్చిన హామీలేంటియి, ప్రజలకు నాలుగు మంచి పనులు ఏంజేద్దం అని ఫికర్ చేసే మంచి మనసు ఉంటదా గా ఢిల్లీ పార్టీలోళ్లకు.

**భూపతిరెడ్డి:** మళ్లా మూడు గంటల కరెంటు ముచ్చట చెప్తున్నరు.. దొంగోడు అచ్చేటి యాల్లకు కరెంటు ఇచ్చిన రోజుల్ని తల్సుకుంటే నాకైతే బుగులైతంది. గిన్ని లక్షల ఎకరాలకు ఫ్రీ కరెంటిచ్చుడు ఉత్త ముచ్చట కాదు.. ఇప్పుడున్నట్లే సౌలత్‌లు ఉండాలి.


**నర్సింలు:** ఒకప్పుడు పంట ఏసినం అంటే దానికి ఏ తెగులు వస్తున్నదో, ఏం మందులు వాడాల్నో చెప్పేటోడే లేకుండె. ఇప్పుడు ఎక్కడికక్కడ ఆఫీసర్ సార్లు తిరుగుతున్నరు. పంటలకు ఏ రోగాలొచ్చినా ఎప్పటికప్పుడు ఉపాయం చెప్తున్నరు. ఇంతకు ముందు పది పదిహేను ఊర్లకు ఒక ఏఈవో ఉంటుండె. అసలు ఏఈవో అంటేనే తెల్వకపోతుండె. ఇంకో మాట.. ఎవరికి ఆల్లు నాకేం పాయిదా అనుకుంటే... మనిషికి న్యాయం జరుగుతదా! అందరి గురించి ఆలోచిస్తనే సరైనోళ్లకు ఓటేస్తం.

**రాజిరెడ్డి:** ఇప్పుడేమంటరు నర్సింలు సార్.. పాలిచ్చే బర్రెను అమ్ముకొని నడ్డి మీద తన్నేటి దున్నపోతును కొనుక్కొచ్చుకున్నట్లు చేసుకోవద్దు.. అంటరు అంతే గదా?! కరెక్టే బండమీద పంట పండిచ్చినట్టు తెలివిగ పనులుజేస్తుండ్రు.. గీళ్లతోనే తెలంగాణకు ఇంత తెల్వడి అచ్చింది! పొట్టకూటి కోసం బౌరూపులోళ్లు (బహురూపులవారు) అచ్చినట్టు అధికారం కోసం మాటలు చెప్పేటోళ్లు మస్తు మంది అస్తుంటరు.. అదిగూడా గీ నాలుగు రోజులే. నిజమేదో, అబద్ధమేదో మనమే తెలుసుకోవాలి. మంచి చేసేటోళ్లను మనమే కాపాడుకోవాలి! అందుకే మళ్లీ కేసీఆర్ సారుకే ఓటేయాలె!!

... ఆరుట్ల నరేశ్ 📷 నీరడి శ్రీనివాస్

---

థౌజండ్ వాలా..




ఖుల్లం ఖుల్లా

మైకు 'చేతి'కొస్తే చాలు వరదలా హామీలు
పొరపాటున పవరు వస్తే అన్నిటికీ తిలోదకాలు
మీ ఆపద మొక్కులు నమ్మరులే జనాలు
కర్రుకాల్చి వాతపెట్టి తగిన బుద్ధి చెబుతారు

సీల్డు కవరు సీఎంలు మీరు
ప్రజలకేమీ చేయలేరు!
గులామ్ గిరీ మీ రివాజు
దులిపేస్తాం మీ బూజు!



... దండమూడి శ్రీచరణ్

డిజిట్-మెరిట్

## రూ.3,17,115

2022-23లో తెలంగాణ తలసరి ఆదాయం. 2014-15లో ఇది రూ.1,24,104. తొమ్మిదేండ్లలో సాధించిన వృద్ధి 156 శాతం

